జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 27 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 4

## సింగరేణి సిఐగా సాగర్



**కారేపల్లి, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి:** సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూ నావత్ సాగర్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న బి తిరుపతిరెడ్డి బదిలీపై వెళ్లగా ఆదివారం నూనావత్ సాగర్ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు ఎవరైనా విగాథం కల్పించినచో ఎంతటి వార్నైనా ఉపేక్షించలేదు, శాంతి భద్రతలకు ఎవరైనా విగాథం కనిపించిన సో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మాదకద్రవ్యాలకు పూర్తి నిషేధం వర్తింప చేస్తాము. సర్కిల్ పరిధిలో ప్రజలు, అధికారులు, పోలీస్ సిబ్బంది కలిసిమెలిసి పనిచేసే శాంతి భద్రతను కాపాడుదామని ఆయన పేర్కొన్నారు.





# ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకొని స్థిరపడండి

- యువతకు ఎంపీ రఘురాం రెడ్డి పిలుపు
- సత్తుపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన రామసహాయం
- ఎమ్మెల్యే రాగమయితో కలిసి అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**సత్తుపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి ):** నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని, స్థిరపడాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం సత్తుపల్లి లోని రాణి ఫంక్షన్ హాల్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొత్తం 66 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై.. 13,000 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా,ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా ఆ ప్రక్రియను పరిశీలించి.. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ పెరుగుతున్న జనాభాతో ఉద్యోగ పోటీ విపరీతంగా పెరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. జాబ్ నోటిఫికేషన్లతో ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే, ప్రఖ్యాత ప్రైవేట్ కంపెనీల ద్వారా కూడా నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ ద్వారా ఉభయ జిల్లాల్లో అర్హులందరికీ జాబ్ లు వచ్చేలా చూస్తామన్నారు. తద్వారా నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభిస్తుందని అన్నారు. జాబ్ మేళా నిర్వహించిన సింగరేణి సంస్థ, పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయిలను ఎంపీ రఘురాం రెడ్డి అభినందించారు. అనంతరం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ యువత ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశామని, దీనికి విశేష స్పందన లభించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు, జీఎం షాలేం రాజు, పీఓలు ప్రహ్లాద్, నరసింహారావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి మహిళ మృతి

- 108 సహకారంతో బంపర్ కింద ఇరుక్కున్న మృతదేహం బయటికి తీశారు



**సత్తుపల్లి, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టి ఓ మహిళ మృతి చెందిన సంఘటన పట్టణ శివారు లోని తాళ్లమడ దగ్గర ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీరాంపురం గ్రామానికి చెందిన మోరంపూడి స్వర్ణలత (55) తన పుట్టిల్లు నారాయణపురం గ్రామం కావడంతో, అక్కడ పనులు పూర్తిచేసుకుని తన ద్విచక్ర వాహనంపై వచ్చే క్రమంలో,తాళ్లమడ దగ్గర దాన్యం లోడు కోసం రోడ్డు ప్రక్కన పెట్టిన లారీని దాటే క్రమంలో కుక్కలు అడ్డు రావడంతో లారీ వెనుక బంపర్ కు తల ఢీకొని పూర్తిగా వెనుకకు వాలిపోయి లారీ క్రిందికి దూసుకొని వెళ్ళింది. 108 సిబ్బందికి విషయం తెలుపుగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందింది. 108 సిబ్బంది ఈఎంటి గొల్లమందల కృష్ణ, పైలెట్ రాజులపాటి రాధాకృష్ణ కట్టర్ సహాయంతోటి బంపర్ కట్ చేసి స్వర్ణలత మృతదేహాన్ని అతి కష్టం మీద బయటకు తీశారు. మృతురాలికి భర్త,కుమార్తె కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. 108 సిబ్బంది చేసిన సేవలు చూసి పలువురు అభినందనలు తెలిపారు.



## బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బలంగా తిప్పి కొట్టండి

- బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఆదివారం హైదరాబాద్ విద్యానగర్లోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లతో కలిసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కోసం విద్యార్థులు చెప్పటబోయే దీక్ష పోస్టర్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో భవిష్యత్ ఉద్యమ నిర్మాణం పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇది బీసీలకు అత్యంత కీలకమైన సమయం అని చాలా శక్తులు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని మీరు అనునిత్యం చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు కుట్రలను చేసే వాళ్ళ వ్యూహాలను

మిగతా 2 లో...

## బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బలంగా తిప్పి కొట్టండి

(మొదటి పేజీ తరువాయి...)

భగ్నం చేయాలని తెలిపారు.అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలలో బలం లేని వాళ్ళు సంఘ విచ్చేన ప్రయత్నం చేస్తున్నారు అన్ని వారి ఆటలు సాగనియాబోమని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన వాటిని బలంగా తిట్టుకొడతు ఉద్యమాన్ని నిర్మాణత్వకంగా తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా చాలా బలం గా ఉంది అన్ని ఏం జరిగినా ఉద్యమం ఆపమని బీసీల కోసం ఏ త్యాగాలకైనా సిద్ధమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, రసూల్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందజేత



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక జూబ్లీ పురకు చెందిన క్రీడాకారుడు కొండె శివశంకర్ జాతీయస్థాయి పరుగు పందెం పోటీలకు రాష్ట్ర జట్టు నుండి ఎంపికయ్యాడు. ఖమ్మం జిల్లా నుంచి ఒక్కడే సెలెక్ట్ కావడం విశేషం. ఇతను నవంబర్ 8 ,9,10 తారీకులలో గోవాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంది. కానీ తల్లిదండ్రులు రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబం పోషిస్తుంటారు. ఆర్థిక స్తోమత లేని కారణంగా జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు రవాణా ఖర్చుల నిమిత్తం 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వినతి మేరకు క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశం కలిగి స్థానికులు అయినటువంటి నల్లమల వెంకటేశ్వరరావు రూ 5000 కర్నాటి వీరభద్రం రూ 3000 కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి రూ 2000 అతనికి ఆర్థిక సహాయం చేశారు. అతను మెడల్ సాధించి ఖమ్మంజిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తాడని ఆశిస్తూ జూబ్లీపుర యువకుడు శివను ఆశీర్వద్దిదాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొగరు భాస్కర్, ఎమ్మె రామకృష్ణ, ఎండీ మస్తాన్, మంగ శ్రీశైలం, ఎమ్మె రాంబాబు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక నగరం లోని బల్లేపల్లిలో మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమారుడు ప్రశాంత్ నిశ్చితార్థ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్,నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మొగిలిచర్ల సైదులు,కాంపాటి రమేష్, ఎన్నిగండ్ల నాగేశ్వరరావు, బోసిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.కొత్తగూడెంలో ప్రముఖ వ్యాపారి పల్లబోతు వాసు ప్రధమ కూతురి నిశ్చితార్థ వేడుక లక్ష్మీదేవి పల్లి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ లో జరగ్గా.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్,నాయకులు జేవీఎస్ చౌదరి, సొసైటీ డైరెక్టర్ మండే హనుమంతరావు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో దెబ్బతిన్న పత్తి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలి.

- వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలి.
- సీపీఐ జిల్లా నాయకులు చింతల.రమేష్ డిమాండ్.
- వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించిన సీపీఐ నాయకులు.



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం అందించాలనీ సీపీఐ జిల్లా నాయకులు చింతల.రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో సీపీఐ బృందం అధిక వర్షంతో దెబ్బతిన్న పత్తిని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ వ్యవసాయ సీజన్లో పత్తి కొనుగోలు నిబంధనలో తీసుకొచ్చిన మార్పులు మూలంగా జిన్నింగ్ మిల్లులో యజమానులు కూడా సిసిఐ సెంటర్లకు అవకాశం ఇవ్వటం లేదని రైతులు మరి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఫేమస్ శాతం ఎనిమిది ఉంటేనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది వేల నూట పది రూపాయలు మద్దతు ధర రైతులకు చెల్లిస్తామని నిబంధన సడలించాలని 8 నుంచి 12 ఉండాలని నిబంధనను 12 నుంచి 15 తేమ శాతం కు మార్చాలని డిమాండ్ చేశారు కిసాన్ కాపాస్ యాప్ లో ఎంట్రీ చేసుకున్నా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని నిబంధన స్మార్ట్ ఫోన్లు వినియోగించలేని రైతులు దగ్గర పత్తి కొనుగోలు నిరాకరించడమే అవుతుందని వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని కోరారు ఈ సీజన్లో అధిక వర్షాలు మూలంగా ఎకరాకు 8 నుంచి 12 క్వింటాల్ దిగుబడి వచ్చే పత్తి రెండు మూడు గంటలు దిగుబడికి పడిపోయిందని పత్తి రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని ఆయన కోరారు.పత్తి బహిరంగ మార్కెట్లో కింటాకు ఐదు వేల రూపాయలు నుంచి ఆరు వేల రూపాయలు లోపు ఉంటుందని వెంటనే అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలనీ,సిసిఐ రంగంలోకి వచ్చి పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జూల.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు. వెంకట రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల. సత్యనారాయణ, గ్రామ నాయకులు చర్ల. లక్ష్మీనారాయణ, కాళంగి. చిన్న పిచ్చయ్య,అల్లు పెద్ద రెడ్డి,గాడిచర్ల.నాగేశ్వరావు, ఉప్పయ్య, పావురాల.వెంకటేష్, తోట.రఘుపతి రావు, ప రీమిశెట్టి. క ృష్ణ య్య, పావురాల.రాముడు మల్లెంపాటి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లో నేడు డయల్ యువర్ డిఎం




**సత్తుపల్లి అక్టోబర్26(ప్రజాజ్యోతి):** సత్తుపల్లి ఆర్టీసీ డిపో నందు సోమవారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంను ఊటుకూరు సునీత ఏర్పాటు చేశారు. సాయంత్రం 04:00గంటల నుండి 5:00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ డిపో పరిధిలో గల ప్రయాణికులు ఏమైనా సలహాలు,సూచనలు, ఫిర్యాదులు ఉంటే ఈ నెంబర్ కు 9959225962 ఫోన్ చేసి వివరాలు తెలుపగలరని కోరినారు. ఆర్టీసీ అభివృద్ధికి సలహాలు సూచనలు తప్పకుండా పాటిస్తామని, ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు.

## భాషాకు నివాళులు అర్పించిన మండల కోఆప్షన్ మాజీ సభ్యులు షేక్. ఈసూబ్..





**తల్లాడ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడకు చెందిన ప్రముఖ మద్యం వ్యాపారీ షేక్ బాషా దశదినకర్మ ఆదివారం కొదుమూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాష నిరంతరం కష్టపడి అంచలంచెలుగా ఎదిగారని గుర్తుచేశారు. ఆయన ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ నాయకులు రావుల గోపి గౌడ్, బిల్లుపాడు నాయకులు బేగు నాగుల మీద, రవి తదితరులు పాల్గొన్నారు.

## భార్య పుట్టిన రోజు.. భర్త రక్తదానం

- మంద వెంకటేశ్వర్లు సీనియర్ నడక సాధకులు





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ఆదివారం పెవిలియన్ గ్రౌండ్లో రక్తహీనతతో బాధపడున్న తలసేమియా పిల్లలను కాపాడేందుకు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు తన భార్య మంద సుశీల పుట్టిన రోజు సందర్భంగా భర్త మంద వెంకటేశ్వర్లు రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ తలసేమియా వ్యాధి తల్లిదండ్రుల ద్వారా వచ్చే జన్యు పరమైన లోపం దీని కారణంగా పిల్లలకు డిటెక్టివ్ అయితే ప్రతి పది పదిహేను రోజులకు ఒకసారి తలసేమియా వ్యాధి పిల్లలు రక్తం ఎక్కించుకోవాలస్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో రక్తం దొరకడం కష్టతరమైన పని అని ఇటువంటి పరిస్థితి ఎవ్వరి పిల్లలకైనా రాకుడదని అన్నారు.పిల్లలకు పుట్టుకతోనే తలసేమియా రాకుండా చేయాలని తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మేనరికం వివాహేలు వ్యతిరేకించాలని కోరారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం పరితపిస్తూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న సంకల్ప స్వచ్చంద సేవా సంస్థ ఖమ్మం ని అభినందించారు.తలసేమియా పిల్లలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు.

# సంక్షేమ హాస్టల్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి: పి డి ఎస్ యు



**కారేపల్లి, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పి డి ఎస్ యు కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ ను ఆదివారం పి డి ఎస్ యు బృందం సందర్శించింది. ఈ సందర్భంగా.సింగరేణి మండల కార్యదర్శి సంజయ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్లో సరైనా వసతులు, సొంత బిల్డింగులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థినులకు నెలసరి బిల్లులు పడక అలాగే ఇబ్బందులు పడుతున్నారు . పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ లో సమయపాలన పాటించని వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు లోకేష్, జీవన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యానికి హాజరైన చిన్నారినీ ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మధిర ప్రజాజ్యోతి:** మధిర మండలం మాటూరు గ్రామానికి చెందిన మోదుగు అశోక్ వాణి దంపతుల కుమారుడు గగన్ విక్రాంత్ జన్మదిన వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జనరల్ సెక్రెటరీ పుట్టా పుల్లారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంగల ప్రసాద్ పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష చాలా పవిత్రమైనది.

- **అజ్మీర వీరన్న**



**కారేపల్లి, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి:** అయ్యప్ప దీక్ష చాలా పవిత్రమైనదని,ఈ దీక్ష కాలంలో తప్పనిసరిగా ఒక యోగి వలే 41 రోజులు అయ్యప్ప స్వాములు ఉంటారని అజ్మీరా వీరన్న అన్నారు. ఆదివారం అప్పాయిగూడెం పరిధిలో గల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం నందు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, గురు స్వాములు భూక్యా రాజేష్ , వాంకుడోత్ చందర్ ఆధ్వర్యంలో సుమారు 35 మంది స్వాములు మాల ధరించి పీఠాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ 41 రోజులపాటు కఠోర దీక్షతో కూడిన అయ్యప్ప మాల ధరించడం ఎంతో పుణ్యమని పేర్కొన్నారు.ఈ దీక్ష సమయంలో నిత్యం స్వామి చింతనలో ఉంటూ.. శరణం అయ్యప్ప అని పటించడం ద్వారా ఎంతో పుణ్యం వస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నారు.

# అందరూ మాటలు చెప్తారు యుగంధర్ వెంట నిలబడి చేస్తాడు

- **యువ నాయకుడు తుమ్మల యుగంధర్ రూపంలో డివిజన్లో అభివృద్ధి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక 46వ డివిజన్ లో గత పాలకులు గోళ్ళపాడు కాలువ ఆధునీకరణ పేరుతో విధ్వంసం సృష్టించి, అభివృద్ధి చెయ్యక పోగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం మిగిల్చారని అన్నారు సిటీ కాంగ్రెస్ ఓపిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్.అరాచక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందనీ, మచ్చలేని అభివృద్ధి ప్రధాతే మన ఎమ్మెల్యే అయ్యారనీ ,మా 46 వ డివిజన్ రూపు రేఖలు మారిపోతున్నాయి అని అన్నరు.యువ నాయకుడు తుమ్మల యుగంధర్ రూపంలో మా డివిజన్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందనీ 46వ డివిజన్ లో రోడ్డు మద్యలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్య ఇండ్ల మధ్యలో ఉన్న స్తంభాలు, కరెంటు లైన్లు,పాడైపోయిన స్తంభాలు గుర్తించిఆయా సమస్యలను ★యువ నాయకుడు తుమ్మల యుగంధర్ కు 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ డివిజన్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలు తన లెటర్ పాడ్ ద్వారా వెంటనే జిల్లా ట్రాన్స్ కో ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ని కలిసి సమస్యలు వివరించమని ఆదేశించారు. మెమొరాండం ఇవ్వడం మీ సమస్య ఖర్చుతో కూడుకున్నది చెప్పడం , అంతటి తో ఆగక యుగంధర్ బాబు స్వయంగా మమ్మల్ని వెంట బెట్టుకుని ఎస్ ఈ ని కలిసి మాట్లాడి నాలుగు రోజుల క్రితం జరిగిన రివ్యూ మీటింగ్ లో దానిని ప్రధాన అంశంగా చేర్చి వెంటనే ఈ రోజు రూ 8,,62,997లక్షల రూపాయలను చెక్కు రూపంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుండి ట్రాన్స్ కో పంపించి ఎన్నాళ్లుగానో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు యుగంధర్ బాబు చరమ గీతం పాడారు, మా డివిజన్ సమస్యల పట్ల వేగంగా స్పందిస్తున్న యుగంధర్ కి మా డివిజన్ ప్రజలు ఎల్లవేళల కృతజ్ఞతా భావంతో ఉంటారు. నిండు నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని కోరుకొంటున్నారు.


# ఖమ్మం చరిత్రలో మునిపెన్నడూ లేని విధంగా ఏ నాయకుడు చేయని పని తుమ్మల యుగంధర్ చేస్తాడు

- **చెప్పిందే చేస్తాడు చేసేదే చెప్తాడు ... తుమ్మల యుగంధర్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మంలోని ప్రముఖ చారిత్రాత్మక కట్టడమైన ఖిలా ప్రాంతం మొత్తం 37 38 39, 42 డివిజన్ల మొత్తం క్లీన్ ఖమ్మం స్వచ్ ఖమ్మం అనే నినాదంతో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 6 గంటలకు ఖిల్లా ప్రాంతం మొత్తం శుభ్రం చేసే పని తుమ్మల యువ సేన నేతృత్వంలో ఖమ్మంలో ఉన్న అన్ని డివిజన్ లోని ఉత్సాహ వంతమైన యువకులు నగర కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ ఉదయం 6 గంటలకు పాత మున్సిపాలిటీ ఆఫీస్ వద్దకు చేరుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని మన చారిత్రాత్మకమైన ఖిలాను సుందరీకరణ చేయటానికి మీ వంతుగా ముందడుగు వేయాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుమ్మల యుగంధర్ కోరరు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు..



**తల్లాడ, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దొబ్బల రమేష్, లక్షి దంపతుల కుమారుడు శ్రీహరి నిశ్చితార్థ వేడుక ఆదివారం ఎన్టీఆర్ జిల్లా మక్కపేట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపిటిసి తుమ్మలపల్లి సత్యవతి, కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, దుగ్గినేని గోపయ్య, దొడ్డ వెంకటయ్య, టిడిపి నాయకులు దుగ్గినేని వెంకటయ్య, గుమ్మ వల రాజు తదితరులు హాజరై కాబోయే వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం నాయకులు ఉన్నారు.

# గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- **ఇనగాలి మాజీ సర్పంచ్ యరమల వెంకట్ రెడ్డి**



**ఎర్రపాలెం, ప్రజాజ్యోతి:** ఇనగాలి గ్రామం నుండి సైదలిపురం అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం దాదాపు పది కోట్ల యాభై లక్షలు రూపాయలు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ నుంచి నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు మరియు ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి ఆత్మ కమిటీ డైరెక్టర్ మాజీ సర్పంచ్ యరమల వెంకటరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి బీటీ రోడ్లకు కోట్ల రూపాయలు మంజూరు చేసిన భట్టి విక్రమార్క అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు.

# రిటైర్డ్ డిఈఈ కమిషనర్ భాస్కర్ గౌడ్ కు నివాళులర్పించిన బొడ్డు వెంకటేశ్వరరావు..




**తల్లాడ, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):** హైదరాబాదులోని కామినేని కార్డియాలజీ ప్రముఖ వైద్యులు రిషిత గౌడ్ తండ్రి పాల్వంచ మున్సిపాలిటీ రిటైర్డ్ కమిషనర్ బత్తిని భాస్కర్ గౌడ్ వర్ధంతి ఆదివారం వరంగల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బొడ్డు రామ్ లక్ష్మణ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మొక్కా వెంకటేశ్వర్లు, మొక్కా నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఎంపీ క్యాంపు కార్యాలయ ఉద్యోగి దీపక్ వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఎంపీ క్యాంపు కార్యాలయ ప్రభుత్వ ఉద్యోగి హరి నటరాజ గురు దీపక్ వివాహం పండితాపురం లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరగగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలు అందజేశారు.నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన ర్యాలీకి కదలిరండి

- వేంసూరులో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశం



**వేంసూరు :అక్టోబర్ 26 ప్రజా జ్యోతి** హైదరాబాదులో నవంబర్ 1 న జరుగునున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీకి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంఆర్ పి ఎస్ నాయకులు పాల్గొని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు విజయవంతం చేయవలసిందిగా ఈరోజు వేంసూరు లో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో సత్తుపల్లి ఇన్చార్జి గొల్లమందల ముత్తారావు కోరారు.ఈరోజు మండలంకేంద్రంలో ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కోటమర్తి బాలస్వామి మాట్లాడుతూ నవంబర్ ఒకటో తారీకు జరిగే దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన ర్యాలీలో లక్షలాదిగా మాదిగలు తరలి రావలసిందిగా కోరారు ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు బస్సులతో ఆ యొక్క సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో రవి రత్నకుమార్ మరాటి రాములు మొదలైన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## నిజాయితీ చాటుకున్న మహిళా కండక్టర్ నాగోల్ మీరాభి



**సత్తుపల్లి అక్టోబర్26(ప్రజాజ్యోతి):** స్వార్థంతో కూడుకున్న రోజులలో ఇంకా మానవత్వం బ్రతికి ఉన్నది అనటానికి నిదర్శనంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కండక్టర్ నాగోల్ మీరాభి తన నిజాయితీ చాటుకొనటానికి ఇదే ఆదర్శమని కొనియాడుతున్నారు. సత్తుపల్లి డిపో బస్సులో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న రూ.. 45000 విలువచేసే వివో ఫోన్ ను తిరిగి అప్పగించిన కండక్టర్ నాగుల్ మీరాభి ఇ 826937, శనివారం టీఎస్ 04 యు డి 1819 బస్సులో సత్తుపల్లి నుండి నుండి వి ఎం బంజర వెళుతున్న బస్సులో ఖమ్మం కు చెందిన దేవాదాయ శాఖ ఉద్యోగి పి వెంకటేశ్వరరావు బంజర ప్రయాణం చేస్తున్న సమయంలో తన వద్ద ఉన్న 45000 చేసే మొబైల్ను మర్చిపోయి వి.యం బంజరలో దిగి వెళ్లిపోయినాడు. తర్వాత ప్రయాణికుల కు టికెట్లు ఇచ్చేందుకు వెనకకు వెళ్ళిన కండక్టర్కు సీటు కింది భాగంలో మొబైల్ ఉండటాన్ని గమనించిన కండక్టర్ తీసుకుని తన వద్ద ఉంచినారు. మొబైల్ పోగొట్టుకున్న విషయాన్ని గమనించిన వెంకటేశ్వరరావు వేరే మొబైల్ ద్వారా తన నెంబర్ కు రింగు చేయగా ఫోను ఎత్తిన కండక్టర్ తన వద్దనే ఉన్నది అని సత్తుపల్లి వచ్చి తీసుకొని వెళ్లవలసిందిగా కోరగా సదరు ప్రయాణికుడు వద్ద ఉన్న ఆధారాలు చూపించడంతో దొరికిన మొబైల్ ను తిరిగి స్టేషన్ మేనేజర్ ఆనందం, సెక్యూరిటీ కానిస్టేబుల్ చెన్నారావు సమక్షంలో అప్పగించడం జరిగినది. పోగొట్టుకున్న మొబైల్ తిరిగి దొరుకుతుందని అనుకోలేదని సత్తుపల్లి డిపో కండక్టర్ నిజాయితీతో తిరిగి అంత విలువ చేసే మొబైల్ ను అప్పగించడం పట్ల ఆర్టీసీ యాజమాన్యానికి, సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత , కండక్టర్ నాగుల్ మీరాబి కి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇంత నిజాయితీ ఉన్న ఆమెను ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు అందిస్తున్నారు.

## దాతలు సహకారంతో పేదలకు దుస్తులు వితరణ

- లంకా సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లంకా కొండల రావు

**మధిర ప్రజా జ్యోతి** పరోపకారం మహోద్యేయం..మానవ సేవే భగవంతుని సేవ.. అంటూ పలువురు దయార్థ హృదయులు, దాతలు ఆదివారం మధిర పట్టణంలో ఆజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర ) లంకా కొండయ్య గృహంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల పంపిణీ కేంద్రానికి విచ్చేసి అనేక మంది దాతలు బట్టలు వితరణ చేసినారు. ఈ బట్టలు వితరణ చేసిన వారు విశ్రాంత జీఎస్టీ ఉద్యోగి వేమూరి సునీల్ కుమార్, దెందుకూరు రైతు గుర్రం గోపాలకృష్ణ, సుందరయ్య నగర్ నివాసి వేమిరెడ్డి జగదీష్ రెడ్డి, కెమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్, బూర్లే సదా శివమూర్తి, ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, ఎర్రుపాలెం మీడియా మిత్రులు మన తెలంగాణ రిపోర్టర్ నాగిరెడ్డిరమేష్, ఆర్య వైశ్యులు దొడ్డ శ్రీనివాస రావు, గుర్రం రాము, విశ్రాంత ఉపాధ్యాయు లు నాగేశ్వరావు, ఇంకా అనేక మందిమ మధిర పరిసర ప్రాంత దాతలు ఈ వితరణ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా లంకా కొండయ్య మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో నేను స్వయంగా వెళ్లి వాలంటీర్ల ద్వారా తాను తీసుకు వచ్చి ఎవరికి అవసరం వచ్చిన వారికీ పంచి పెట్టటం మానవ ధర్మంగా భావిస్తున్నానని ఈ కార్యక్రమంనకు వివిధ రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరుకు ఆ దేవుడు యెల్ల వేళలా ఆయురారోగ్యాలతో ఆయుష్ నిస్తాడు అని దాతలు అందరికి పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.



## మరణించిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులు

**మధిర ప్రజా జ్యోతి** మధిర మండలం ఆత్మకూరు గ్రామ నివాసి అరిగెల ప్రభాకర్ రావు ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో ఉన్నదని తెలుసుకున్న ప్రభాకర్ రావు చిన్ననాటి స్నేహితులందరూ మమేకమై ప్రభాకర్ రావు కుమార్తె పేరు మీద 50 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేసి ఆర్థిక సహకారంగా నిలిచారు. ప్రభాకర్ రావు తో స్నేహపూర్వకంగా మెలిగిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ప్రభాకర్ రావు ఆ రోజుల్లో తన వంతు సహకారాల అందిస్తూ అందరికీ చేదోడు వాదోడుగా ఉండేవాడని, మిత్రుని అకాల మరణం తమను ఎంతో బాధించినదని స్నేహితులు వాపోయారు.



## అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్న ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** ఎర్రుపాలెం లో దేవరకొండ ప్రసాద్ మనవడు అవినాష్ అన్నప్రాసన వేడుకలో పాల్గొని అవినాష్ ను ఆశీర్వదించిన ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడేటి బాబురావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల పుల్లారెడ్డి, రాజు నంద్రు జనార్ధన్, లింగాల నాగేశ్వరావు, పసుపులేటి వెంకటనారాయణ, అంగిరేకుల రామకృష్ణ, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ ప్రభాకర్, దేశ పోగు కిషోర్, దేవరకొండ రవి, నల్లమోతు ప్రభాకర్, దేవరకొండ చిరంజీవి, దేవరకొండ ప్రసాద్, నర్సిరెడ్డి, షేక్ షాబాష్, దేవరకొండ ఏడుకొండలు, బాలరాజు, షేక్ ఫారూఖ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.